

మధిర ఉత్తమ మున్సిపాలిటీలో **చెత్త సమస్య..** 5


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్ Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 181 బుధవారం 8 అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## ఆర్‌బీఐ గ్యారెంటీతో త్వరలో డిజిటల్ కరెన్సీ!



- ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను ప్రోత్సహించేది లేదని కేంద్రం స్పష్టీకరణ
- ఆర్‌బీఐ గ్యారెంటీతో త్వరలో డిజిటల్ కరెన్సీ
- రక్షణ లేనందునే క్రిప్టోలపై అధిక పన్నులు : పీయూష్ గోయల్
- ఖతార్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు వేగవంతం

**న్యూఢిల్లీఅక్టోబర్ 7( జర్నలిస్ట్ వార్త):**
దేశంలో క్రిప్టోకరెన్సీ భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వం మరోసారి తన వైఖరిని స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) లేదా దేశీయ కరెన్సీ వంటి ఎలాంటి ఆధారం లేని ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను తాము ప్రోత్సహించబోమని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తేల్చిచెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఆర్‌బీఐ గ్యారెంటీతో కూడిన మిగతా 2లో...

## ఏఐ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారే సత్తా భారత్‌కు ఉంది

- ఆన్‌లైన్‌లో నా డీప్ ఫేక్ వీడియోలు కూడా చూశాను: నిర్మలా సీతారామన్
- పెట్టుబడిదారుల కోసం సెబీ, ఎన్‌పీసీఐ ప్రత్యేక యూపీఐ హ్యాండిల్స్
- యూపీఐ ఐడీ, ఖాతా వివరాలు సరిచూసేందుకు 'సెబీ చెక్' ఫీచర్

2లో.




# తెలంగాణపై టీడీపీ ఫోకస్..!

### తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక సమావేశం...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చాలా కాలం తర్వాత తెలంగాణ పార్టీ వ్యవహారాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తెలంగాణలో పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఆయన కీలక నేతలతో సమావేశమయ్యారు. సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టి, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలంటూ తెలంగాణ టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

- ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సమావేశం
- కమిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై ప్రధాన చర్చ
- రాష్ట్రవ్యాప్తంగా 1.78 లక్షల సభ్యత్వ నమోదు
- కమిటీల నియామకం వేగవంతం చేయాలని ఆదేశం

2లో.




## తెలంగాణలో 80 శాతం పత్తి కొనుగోళ్లు

- సీసీఐ ద్వారానే నేరుగా కొంటాం
- 122 కొనుగోలు సెంటర్ల ఏర్పాటు
- కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్

**న్యూఢిల్లీ,అక్టోబర్ 7( జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో 80 శాతం పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ స్పష్టం చేశారు. తెలంగాణలో 20 లక్షల మంది పత్తి రైతులు ,18 లక్షల హెక్టార్లలో పత్తి పంట పండిస్తున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు సహకారం ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అప్లికేషన్ ప్రారంభించిదని... రైతులు అందులో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. మిగతాది 2లో...



## మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ



- పవన్ కల్యాణ్ చొరవతతో ప్రభుత్వ నిర్ణయం
- కమిటీ ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ
- కమిటీలో కీలక శాఖల కమిషనర్లు, జిల్లా కలెక్టర్
- మత్స్యకార ప్రతినిధులకు కూడా కమిటీలో చోటు
- సీఎం, మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్

**కాకినాడ అక్టోబర్ 7( జర్నలిస్ట్ వార్త):**
కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు, ఈ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా 2లో...

## మన వాదనలు బలంగా వినిపిద్దాం

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో నేడు విచారణ
- మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ముందస్తు సమాలోచనలు
- న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, సిద్దార్థ దవేకు పిలుపు



**హైదరాబాద్అక్టోబర్ 7( జర్నలిస్ట్ వార్త):**
'బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కామారెడ్డి డిక్లరేషన్ మొదలుకుని అసెంబ్లీలో తీర్మానం వరకూ పార్టీ తరపున, ప్రభుత్వం తరపున చేసిన అన్ని ప్రయత్నాలనూ హైకోర్టుకు నివేదిద్దాం%ొ%' అని ముఖ్యమంత్రి రేవంత్%ొ% మంత్రివర్గ సహచరులకు, కాంగ్రెస్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. మిగతా 2లో...


## ఆర్టీసీ ఛార్జీల పెంపు దారుణం

ప్రజలపై భారం మోపడమేనన్న కెటిఆర్



**హైదరాబాద్,అక్టోబర్ 7( జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రభుత్వ నిర్ణయంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. మిగతాది 2లో...

## భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్... క్వాంటం ప్రపంచాన్ని కళ్లకు కట్టిన శాస్త్రవేత్తలు




2లో.

- %2025 సంవత్సరానికి భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రకటన
- ముగ్గురు అమెరికా శాస్త్రవేత్తలను వరించిన ప్రతిష్ఠాత్మక పురస్కారం
- జాన్ క్లార్క్, మైఖేల్ డివోరెట్, జాన్ మార్టినిస్‌లకు సంయుక్తంగా అవార్డు
- కంటికి కనిపించే సర్క్యూట్‌లో క్వాంటం ప్రభావాల గుర్తింపు

# కాంగ్రెస్‌లో 'దుమారం'!

### సహచర మంత్రి లక్ష్మణ్‌పై పొన్నం 'నోటి దురుసు'..అనుచిత వ్యాఖ్యలు



- బహిరంగ క్షమాపణకు దళిత సంఘాలు డిమాండ్
- 'అడ్లూరి'ని నేనేం అనలేదు.. ఇదంతా బీఆర్ఎస్ కుట్రేనన్న ప్రభాకర్
- ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు.. అధిష్టానానికి ఫిర్యాదు చేస్తా: అడ్లూరి
- పార్టీలో ప్రకంపనలు.. సర్దుబాటుకు అధిష్టానం యత్నం

**కరీంనగర్అక్టోబర్ 7( జర్నలిస్ట్ వార్త):**
సహచర మంత్రిపై నోరు జారిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పి తెచ్చి పెట్టారు. సమావేశానికి సమయానికి రాలేదన్న అసహనంతో దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను ఉద్దేశించి 'ఆ దున్నపోతుగానికేం తెలుసు' అంటూ బాడీ షేమింగ్‌పై చేసిన వ్యాఖ్యల వీడియో మిగతా 2లో...



## హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1 నియామకాలు

స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీఅక్టోబర్ 7( జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై అడ్డంకులు తొలిగాయి. దీనిపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఊరట లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా.. ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించడంపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్చిల ధర్మాసనం విచారణ జరిపింది. మిగతాది 2లో...

## ఆర్‌బీఐ గ్యారెంటీతో త్వరలో డిజిటల్ కరెన్సీ!

(మొదటి పేజీ తరువాయి)

అధికారిక డిజిటల్ కరెన్సీని త్వరలోనే తీసుకురానున్నట్లు ప్రకటించారు. దోహాలో పర్యటిస్తున్న సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ "ఎలాంటి సార్వభౌమ లేదా ఆస్తిపరమైన మద్దతు లేని క్రిప్టోకరెన్సీలను మేం ప్రోత్సహించడం లేదు. ప్రజలు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాం. అందుకే వాటిపై నిషేధం విధించకపోయినా, వాటి వినియోగాన్ని నిరుత్సాహపరిచేందుకు భారీగా పన్నులు వేస్తున్నాం" అని వివరించారు. భారత ప్రభుత్వం తీసుకురాబోయే డిజిటల్ కరెన్సీ ప్రయోజనాల గురించి ఆయన వివరిస్తూ "ఆర్‌బీఐ హామీతో రానున్న ఈ డిజిటల్ కరెన్సీ ద్వారా లావాదేవీలు మరింత సులభతరం అవుతాయి. కాగితం వాడకం గణనీయంగా తగ్గుతుంది. ప్రస్తుత బ్యాంకింగ్ వ్యవస్థ కన్నా వేగంగా, పారదర్శకంగా లావాదేవీలు జరపవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రతి లావాదేవీని గుర్తించే సౌలభ్యం ఉంటుంది" అని తెలిపారు. ఇదే పర్యటనలో భాగంగా భారత్, ఖతార్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను విస్తరించే లక్ష్యంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై చర్చలు జరిపినట్లు గోయల్ వెల్లడించారు. ఖతార్ వాణిజ్య మంత్రితో జరిపిన సమావేశంలో ఈ చర్చలను వేగవంతం చేయాలని ఇరు దేశాలు అంగీకరించినట్లు తెలిపారు. "వచ్చే ఏడాది మధ్య నాటికి లేదా మూడో త్రైమాసికం లోపు ఈ ఒప్పందాన్ని ఖరారు చేయగలమని భావిస్తున్నాం" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం 14.15 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ ఒప్పందం ద్వారా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇప్పటికే యూఏఈతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న భారత్, త్వరలో ఒమన్‌తో కూడా ఇలాంటి ఒప్పందంపై సంతకం చేయనుంది.

## మన వాదనలు బలంగా వినిపిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా ట్రిబుల్ టెస్ట్ (సామాజిక ఆర్థిక కులగణన సర్వే, డెడికేషన్ కమిషన్ ఏర్పాటు,జీవో విడుదల) కూడా పాసయ్యామంటూ న్యాయస్థానానికి విడమరిచి చెప్పాలని ఆయన సూచించారు. సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ల పిటిషన్ కొట్టేసిన సంగతి విదితమే. కాగా బుధవారం ఈ అంశం హైకోర్టులో విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ మంత్రులు, కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. రిజర్వేషన్లపై హైకోర్టులో తీర్పు ఏ విధంగా రావచ్చు? అది అనుకూలంగా వస్తే ఏం చేయాలి? ప్రతికూలమైతే ఎలా స్పందించాలి? అనే అంశాలపై సీఎం ఈ సందర్భంగా వారితో సుదీర్ఘంగా సమాలోచనలు చేశారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను అమలు చేసేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనే విషయాన్ని కోర్టుకు నివేదించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ మేరకు బలమైన వాదనలు వినిపించేందుకు వీలుగా సుప్రీంకోర్టులో కేసును వాదించిన న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, సిద్దార్థ దవేలను రప్పించాలని కోరారు. రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక కుల గణన, దాంతోపాటు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు, అనంతరం అసెంబ్లీలో తీర్మానించిన విషయాలను న్యాయస్థానం దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. ఆ మేరకే జీవో ఇచ్చిన విషయాన్నీ ప్రస్తావించారు. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో రిజర్వేషన్ల అమలు విధానాన్ని ఏకరువు పెట్టాలన్నారు. తాము ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కులగణనను చేపట్టామనీ, తదనుగుణంగా రిజర్వేషన్లకు ఆమోదముద్ర వేయాలంటూ కేంద్రాన్ని, రాష్ట్రపతిని కోరామని తెలిపారు. అయితే రాజకీయంగా తమను ఇరుకున పెట్టేందుకే అటు రాష్ట్రపతిగానీ, ఇటు ప్రధానిగానీ అపాయింట్‌మెంట్ ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ గవర్నర్ కూడా ఇదే రకంగా వ్యవహరించటం శోచనీయమన్నారు. మరోవైపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవటం మూలాన కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, గ్రాంట్లు, ఇతర సాయాలు నిలిచిపోయాయని సీఎం రేవంత్ గుర్తు చేశారు.

## భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్...

## క్వాంటం ప్రపంచాన్ని కళ్లకు కట్టిన శాస్త్రవేత్తలు

**న్యూఢిల్లీఅక్టోబర్ 7( జర్నలిస్ట్ వార్త):** భౌతికశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతి-2025ని ప్రకటించారు. ఈ అత్యంత ప్రతిష్ఠాత్మక అవార్డును ముగ్గురు అమెరికన్ శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్. డివోరెట్, జాన్ ఎం. మార్టినిస్‌లను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. అణువుల స్థాయిలో మాత్రమే సాధ్యమనుకున్న క్వాంటం భౌతికశాస్త్ర సూత్రాలను, కంటికి కనిపించేంత పెద్ద ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో విజయవంతంగా ప్రదర్శించినందుకు గాను వారికి ఈ గౌరవం దక్కింది. క్వాంటం మెకానిక్స్ ప్రకారం, ఒక కణం తనకు అడ్డుగా ఉన్న గోడను సైతం దాటుకుని వెళ్ళగలదు. దీనినే 'టన్నెలింగ్' అంటారు. అయితే ఇలాంటి వింత ప్రవర్తనలు కేవలం సూక్ష్మ ప్రపంచానికే పరిమితమని ఇప్పటివరకు భావించేవారు. కానీ, ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు 1984-85 మధ్యలో చేసిన ప్రయోగాలతో ఈ అభిప్రాయాన్ని మార్చేశారు. వారు సూపర్ కండక్టర్లతో, మధ్యలో ఒక విద్యుత్ నిరోధక పొర (జోసెఫ్‌సన్ జంక్షన్) ఉండేలా ఒక ప్రత్యేకమైన ఎలక్ట్రిక్ సర్క్యూట్‌ను రూపొందించారు. ఈ సర్క్యూట్‌లో విద్యుత్‌ను ప్రవహింపజేసినప్పుడు, అందులోని కణాలన్నీ కలిసి ఒకే 'స్థూల కణం'గా ప్రవర్తించడాన్ని వారు గమనించారు. ఈ స్థూల కణం, ఎలాంటి అడ్డంకి లేకపోయినా క్వాంటం టన్నెలింగ్ ద్వారా సున్నా వోల్టేజ్ స్థితి నుంచి బయటపడటాన్ని వారు నిరూపించారు. అలాగే, ఈ వ్యవస్థ నిర్దిష్ట పరిమాణంలో మాత్రమే శక్తిని గ్రహించడం లేదా విడుదల చేయడాన్ని (ఎనర్జీ క్వాంటైజేషన్) కూడా ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ ఆవిష్కరణపై నోబెల్ కమిటీ ఛైర్ ఓల్ ఎరిక్సన్ స్పందిస్తూ, "శతాబ్దాల నాటి క్వాంటం మెకానిక్స్ నిరంతరం కొత్త ఆశ్చర్యాలను అందిస్తుండటం అద్భుతంగా ఉంది. అన్ని డిజిటల్ టెక్నాలజీలకు క్వాంటం మెకానిక్సే పునాది కాబట్టి ఇది ఎంతో ఉపయోగకరం" అని తెలిపారు. ఈ పరిశోధనలు క్వాంటం కంప్యూటర్లు, క్వాంటం సెన్సార్లు, క్వాంటం క్రిప్టోగ్రఫీ వంటి భవిష్యత్ టెక్నాలజీల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తాయని శాస్త్ర ప్రపంచం భావిస్తోంది.

## మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ కమిటీలో పలువురు కీలక అధికారులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. పరిశ్రమల శాఖ, మత్స్యశాఖ కమిషనర్లతో పాటు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఇందులో ఉంటారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కోసం, మత్స్యకార వర్గం నుంచి జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ప్రతినిధులకు కూడా ఈ కమిటీలో స్థానం కల్పించారు. ఉప్పాడ మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ఈ కమిటీ పనిచేయనుంది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. మత్స్యకారుల సమస్యలపై తాను చేసిన సూచనకు తక్షణమే స్పందించి కమిటీ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ ఛార్జీల పెంపు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల ఆర్థిక స్థితిని పట్టించుకోకుండా ప్రభుత్వం చార్జీలు పెంచడం అన్యాయం అని ఆయన విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందని, కానీ అదే సమయంలో పురుషులు, విద్యార్థులపై అదనపు భారాన్ని మోపుతోందని కేటీఆర్ మండిపడ్డారు. ఇంట్లో ఒక మహిళ ఉచితంగా ప్రయాణం చేస్తే, కుటుంబంలోని మిగిలిన సభ్యులందరికీ రెండింతలు చార్జీలు కట్టాల్సి వస్తోంది. దీంతో ఒక కుటుంబానికి నెలకు కనీసం ఇరవై రూపాయల వరకు అదనపు భారం పడుతోంది. ఈ విషయం ఇప్పుడు ప్రతి తెలంగాణ కుటుంబానికీ అర్థమైందని ఆయన అన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పథకం ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించినట్టు ప్రభుత్వం చెబుతుందేమో కానీ, వాస్తవానికి ఇది ఆర్థిక సమతుల్యతను దెబ్బతీసే నిర్ణయమని వ్యాఖ్యానించారు. ఆర్టీసీ ఇప్పటికే ఆర్థికంగా కష్టాల్లో ఉన్న సమయంలో ఈ విధంగా వసూళ్లను పెంచడం ప్రజలపై నేరుగా భారం మోపడం అవుతుందని ఆయన అన్నారు.

## హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1 నియామకాలు

**(మొదటి పేజీ తరువాయి)** సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడంపైనా అభ్యర్థుల తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం.. స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుకు సంబంధించిన ప్రధాన పిటిషన్లన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈనెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఈలోగా చేపట్టిన నియామకాలన్నీ.. రిట్ అప్పీల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని సూచిస్తూ.. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణను ధర్మాసనం ముగించింది.

# తెలంగాణలో 80 శాతం పత్తి కొనుగోళ్లు



అనంతరం మీడియాతో గిరిరాజ్ సింగ్ మాట్లాడారు. గతంలో పత్తిని ఎంత సేకరించామో.. ఈ ఏడాది కూడా అలానే పత్తిని సేకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో పత్తి కొనుగోళ్ల కోసం గతేడాది 110 సెంటర్లు ఉన్నాయని.. ఇప్పుడు122 సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనను కోరారని చెప్పుకొచ్చారు. గతంలో ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం అయ్యాయని.. ఇప్పుడు కూడా దుర్వినియోగం అవుతున్నాయని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదని.. రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం నిలవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తమ బాధ్యత నుంచి ఎందుకు తప్పుకుంటుందని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఎంత పత్తి ఉత్పత్తి అయితే అంత కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు స్మార్ట్ ఫోన్స్ లేకుండానే నిధులు వెళ్తున్నాయా అని ప్రశ్నించారు గిరిరాజ్ సింగ్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013 నుంచి 2014 వరకు రూ.12, 500 కోట్ల పత్తి కొనుగోళ్లు చేస్తే.. ప్రస్తుతం రూ.73,000 కోట్ల పత్తి కొనుగోళ్లు జరిగాయని వెల్లడించారు. రూ. 65 వేల కోట్ల పత్తి కొనుగోళ్లు కేవలం తెలంగాణ నుంచే జరిగాయని వెల్లడించారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్నదాతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు చేపట్టామని ఉద్ఘాటించారు. 2014లో క్వింటా పత్తి ధర రూ.3,700లు ఉంటే.. ఇప్పుడు క్వింటా రూ.7,710ల ధర ఉందని నొక్కిచెప్పారు. మరో గ్రేడ్ రకం గతంలో క్వింటా రూ. 4 వేలు ఉంటే.. ప్రస్తుతం క్వింటా రూ. 8,110లుగా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు మద్దతుగా నిలవాలని సూచించారు. పత్తిలో తేమ శాతాన్ని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ స్థాయిలో ఓ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం క్వాలిటీ సీడ్స్ ఇవ్వాలని గిరిరాజ్ సింగ్ సూచించారు.

## ఏఐ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారే

# సత్తా భారత్‌కు ఉంది

**న్యూఢిలీఅక్టోబర్ 7( జర్నలిస్ట్ వార్త):**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ టెక్నాలజీ ప్రమాదంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో తన ముఖంతోనే సృష్టించిన పలు డీప్‌ఫేక్ వీడియోలు ప్రచారంలో ఉన్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించి, వాస్తవాలను వక్రీకరించేందుకే వీటిని రూపొందిస్తున్నారని ఆమె అన్నారు. ముంబైలో మంగళవారం జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025' కార్యక్రమంలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ పెరిగేకొద్దీ ఆర్థిక మోసాల స్వరూపం కూడా పూర్తిగా మారిపోయిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇదివరకటిలా ఫైర్‌వాల్స్‌ను బద్దలు కొట్టడం కాదని, ఇప్పుడు నేరుగా ప్రజల నమ్మకాన్నే హ్యాక్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "కృత్రిమ మేధ (ఏఐ)ను ఉపయోగించి నేరగాళ్లు గొంతులను అనుకరిస్తున్నారు, వ్యక్తుల గుర్తింపును క్లోన్ చేసి అచ్చం నిజమైన వీడియోల లాంటివి సృష్టిస్తున్నారు. వీటి ద్వారా ప్రజలను సులభంగా మోసం చేస్తున్నారు" అని ఆమె వివరించారు.




ఇలాంటి మోసాల నుంచి పెట్టుబడిదారులను కాపాడేందుకు సెబీ, ఎన్‌పీసీఐ కీలక చర్యలు చేపట్టాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా సెబీలో రిజిస్టర్ అయిన బ్రోకర్ల కోసం '.%ఎతీఎ%', మ్యూచువల్ ఫండ్ సంస్థల కోసం '.%ఎట%' అనే ప్రత్యేకమైన యూపీఐ హ్యాండిల్స్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇప్పటికే 90 శాతానికి పైగా బ్రోకర్లు, అన్ని మ్యూచువల్ ఫండ్స్ ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని చెప్పారు. అంతేకాకుండా, 'సెబీ చెక్' అనే కొత్త ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీని ద్వారా పెట్టుబడిదారులు డబ్బు పంపే ముందే బ్రోకర్లు లేదా సంస్థల యూపీఐ ఐడీ, బ్యాంకు ఖాతా వివరాలను (అకౌంట్ నంబర్, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్) వెరిఫై చేసుకోవచ్చని సూచించారు. ఈ సదుపాయం వెబ్ పోర్టల్, సార్థి యాప్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు.
ఫిన్‌టెక్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, ఆధార్, యూపీఐ, డిజిలాకర్ వంటివి ఆర్థిక కార్యకలాపాల స్వరూపాన్నే మార్చేశాయని అన్నారు. 1.3 బిలియన్ డాలర్లతో 'ఇండియా ఏఐ మిషన్' ప్రారంభించి భారత్ గ్లోబల్ ఏఐ రంగంలోకి దూసుకెళ్లిందని ఆమె గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఉత్పత్తులు, సేవలకు భారత్ ఒక గ్లోబల్ హబ్‌గా మారే సత్తా ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. "బాధ్యతాయుతమైన నియంత్రణ అనేది పురోగతికి అడ్డుకట్ట కాదు, అది సురక్షితమైన ప్రయాణానికి సీట్‌బెల్ట్ లాంటిది" అని ఆమె వ్యాఖ్యానించారు.

# తెలంగాణపై టీడీపీ ఫోకస్..!

**అమరావతి అక్టోబర్ 7( జర్నలిస్ట్ వార్త):**
అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ టీడీపీ నేతలు చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడిని నియమించడం, రాష్ట్ర, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వంటి సంస్థాగత అంశాలపై చర్చించారు. ఇప్పటికే మండల అధ్యక్షుల నియామకానికి సంబంధించిన కసరత్తు పూర్తయిందని, దానిని వెంటనే పూర్తి చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా, తెలంగాణలో పార్టీకి 1.78 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయినట్లు నేతలు చంద్రబాబుకు వివరించారు. గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని, సరైన నాయకత్వం అందిస్తే పార్టీని మళ్లీ క్రియాశీలంగా మార్చవచ్చని వారు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం ఆలస్యమైతే, తాత్కాలికంగా ముఖ్య నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా వారు సూచించారు. నేతల అభిప్రాయాలను పూర్తిగా విన్న చంద్రబాబు, పార్టీ బలోపేతంలో భాగంగా రెండు మూడు రోజుల్లో 638 మండల కమిటీలు, డివిజన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వీలైనంత త్వరగా కమిటీల నియామకం పూర్తి చేసి, పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీని సమర్థవంతంగా నడిపించగల నాయకుడికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ నేతలతో చంద్రబాబు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.
ఈ సమావేశంలో పార్టీ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, కంభంపాటి రామ్మోహన్, నన్నూరి నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, అశోక్ గౌడ్, జోత్స్న, వాసిరెడ్డి రామనాథం, పొగాకు జైరామ్ తో పాటు పలువురు హాజరయ్యారు.

# కాంగ్రెస్‌లో 'దుమారం'!

(మొదటి పేజీ తరువాయి)
పుటేజీ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యాఖ్యలు మైక్‌లో రికార్డయి బయటకు రావడంతో వివాదం ఒక్కసారిగా భగ్గుమంది. ఇది కేవలం ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలకు దారితీసినా.. 'మాదిగల ఆత్మగౌరవం' చుట్టూ తిరుగుతూ కులం రంగు పులుముకుంది. మంత్రి లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం, దళిత సంఘాలు క్షమాపణకు అల్టిమేటం జారీ చేయడంతో ఈ ఎపిసోడ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతర్గత సంక్షోభానికి దారితీసింది. పొరపాటును అంగీకరించకుండా 'ఇది బీఆర్ఎస్ కుట్ర' అంటూ పొన్నం చెప్పడాన్ని మంత్రి అడ్లూరి, ఆయన అనుచరులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇది పొన్నం అహంకార వైఖరికి నిదర్శనమనే అభిప్రాయం ఆ పార్టీలో వినిపిస్తోంది.

### అసలేం జరిగింది?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రహ్మత్ నగర్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించాల్సి ఉంది. అయితే, మంత్రి లక్ష్మణ్ కాస్త ఆలస్యంగా రావడంతో పొన్నం ప్రభాకర్ అసహనానికి గురయ్యారు. పక్కనే ఉన్న మంత్రి వివేక్ చెవిలో 'మనకు టైం అంటే తెలుసు.. జీవితమంటే తెలుసు.. వారికేం తెలుసు.. ఆ.. దున్నపోతు గానికి' అని గుసగుసలాడారు. మైకులు ఆన్‌లో ఉండటంతో ఈ వ్యాఖ్యలు స్పష్టంగా రికార్డయ్యాయి. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో వివాదం మొదలైంది. సహచర మంత్రిని, అందులోనూ ఒక దళిత మంత్రిని ఉద్దేశించి బాడీ షేమింగ్ చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఇది కేవలం లక్ష్మణ్‌కు జరిగిన అవమానం కాదని, మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని ఎమ్మార్పీఎస్ వంటి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.

### క్షమాపణకు ససేమిరా..
### బీఆర్ఎస్ కుట్రంటూ ఎదురుదాడి

వివాదం ముదురుతున్నా మంత్రి పొన్నం ప్రభాకర్ తీరులో మార్పు రాలేదు. తప్పును అంగీకరించి క్షమాపణ కోరాల్సింది పోయి, ఎదురుదాడికి దిగారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని, ఇదంతా బీఆర్ఎస్ సోషల్ మీడియా చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. 'అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పీసీసీ అధ్యక్షులు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్' అని చెప్పడం ద్వారా ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని చూశారు. అయితే, ఆయన వైఖరి.. సమస్యను మరింత జఠిలం చేసింది. కనీసం పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయకపోవడం పొన్నం అహంకారానికి నిదర్శనమని, ఆయనలోని దురుసుతనాన్ని ఇది బయటపెట్టిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇదే సమయంలో ఈ వివాదాన్ని త్వరగా పరిష్కరించకపోతే, అది ప్రభుత్వ ప్రతిష్టకు తీవ్ర భంగం కలిగించడంతో పాటు పార్టీలోని సామాజిక తరగతుల మధ్య అగాధాన్ని పెంచే ప్రమాదం ఉందని పార్టీ సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తా : అడ్లూరి

పొన్నం వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. 'జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవం ఉంటుంది. మాదిగలు అంటే అంత చిన్న చూపా?' అని ఆయన ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నం తన తప్పు తెలుసుకుంటాడని ఆశించానని, కానీ ఆయన మారకపోతే జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంతేకాకుండా, 'నేను మాదిగను కాబట్టే నాకు మంత్రి పదవి వచ్చింది. నేను మంత్రి కావడం, మా సామాజిక తరగతిలో పుట్టడం తప్పా?' అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మంత్రి వివేక్ తన పక్కన కూర్చోవడానికి కూడా ఇష్టపడటం లేదని, ఇది ఎంతవరకు సమంజసమని ఆయన వాపోయారు.

### సర్దుబాటుకు అధిష్టానం యత్నం

ఈ వివాదం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విబేధాలను మరోసారి బయటపెట్టింది. సొంత పార్టీ నేతలే పొన్నం వైఖరిని తప్పుబడుతున్నారు. జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులు సైతం లక్ష్మణ్‌కు మద్దతుగా నిలిచి, పొన్నం తీరును తప్పుబట్టాయి. బుగ్గారం మండల కాంగ్రెస్ నాయకులు పొన్నం వ్యాఖ్యలను ఖండించారు. మరో మంత్రి శ్రీధర్‌బాబు కూడా పొన్నం వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. దాంతో రంగంలోకి దిగిన టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ ఇద్దరు మంత్రులతో మాట్లాడి వివాదాన్ని సద్దుమణిచే ప్రయత్నం చేశారు. మరోవైపు 24 గంటల్లో పొన్నం క్షమాపణ చెప్పాలని, లేదంటే ఆయన కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎమ్మార్పీఎస్ హెచ్చరించింది. పొన్నంను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలన్న డిమాండ్లు కూడా ఊపందుకున్నాయి. మొత్తం మీద, పొన్నం ప్రభాకర్ నోటి దురుసు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. ఈ వివాదాన్ని అధిష్టానం ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాలి.

# చిన్న గురిజాల గ్రామం లో ఎకరాకు రూ 25 వెలు నష్ట పరిహారం అందించాలి

**నర్సంపేట/అక్టోబర్ 7( జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట రూరల్ మండల పార్టీ ఆధ్వర్యంలో చిన్న గురిజాల గ్రామం లో అతి వర్షాలు అదేవిధముగా యూరియా అందని కారణంగా నష్ట పోయిన పత్తి పంట ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మండల ఎన్నికల పరిశీలకులు నామాల సత్యనారాయణ మరియు మండల ఎన్నికల కమిటీ కన్వీనర్ కొమల్ల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు అదేవిధముగా యూరియా అందని కారణంగా అన్నీ పంటలు విపరీతంగా నష్టపోయాయని నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు ప్రభుత్వం రూ 25 వెలు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌరవ తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారం లో ఉన్నపుడు రైతులకు విపత్కర పరిస్థితుల్లో అన్నీ పంటలకు నష్ట పరిహారం అందించి ఆదుకున్నారని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కమిటీ సభ్యులు కోడారీ రవి,మోటురీ రవి,బండారి రమేష్,భూక్యా వీరన్న,గురిజాల గ్రామ పార్టి అధ్యక్షుడు చిన్న పెల్లి నర్సింగం,మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య,మాజీ సర్పంచ్ గడ్డం రాజు,మండల పార్టీ ఉప అధ్యక్షుడు అల్లి రవి,పుప్పాల బిమయ్య,మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచిక హరీష్,పోతు శంకర్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్,బొల్లం భక్కయ్య,మాజీ ఉప సర్పంచ్ కంకణాల రాజు,మండల యూత్ సహాయ కార్యదర్శి పుట్ట అఖిల్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ ఎడ్ల రవీందర్,గ్రామ పార్టి కన్వీనర్ చిప్ప ప్రశాంత్,మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ కొమ్ము రవి,మినుముల దేవేందర్,దూడల ప్రకాశ్,చిప్ప రాజు,యశోద నరసింగం,పిండి శ్రీను,బుర ప్రశాంత్,మినూముల బిక్షపతి,మినుమూల పాపయ్య,మినుముల రాజయ్య,దరాబోయిన రవి,చిప్ప లింగయ్య,పుట్ట మధు,సమ్మెట రవి,సంద యాదగిరి,సంద సాంబయ్య,మినుముల అశోక్,మినుముల అభిరామ్,వెంగలదాసు సదయ్య,తడెం ఐలయ్య,పుట్ట చిన్న బిక్షపతి,మినుముల లచ్చన్న,వెంగళదాసు రాజు,పోషాల మల్లయ్య,పోశాల తిరుమలేశ్,రాయరాకుల కొమురయ్య,బుర యాదగిరి,గడ్డం బాబు,గుళ్లపెల్లి శ్రీరాం మూర్తి,గుళ్ళపెల్లి రవి,గుల్లపెల్లి కుమార్,గుళ్లపెల్లి రమేష్,కంది మల్లయ్య,మెరుగు ఎల్లయ్య తదితులున్నారు.

# దసరా పర్వదినం సందర్భంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపోకు రికార్డు స్థాయి ఆదాయం



**సత్తుపల్లి/అక్టోబర్7(జర్నలిస్ట్ వార్త):** దసరా పర్వదినం సందర్భంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపో చరిత్రాత్మక స్థాయిలో ఆదాయం సాధించింది. ఈ నెల 6వ తేదీన రూ. 37,95,470 ఆదాయం నమోదైనట్లు డిపో మేనేజర్ ఊటుకూరి సునీత తెలిపారు. ఆమె మాట్లాడుతూ గతంలో రాఖీ పండుగ రోజున రూ. 32 లక్షలు, గత ఏడాది దసరా రోజున రూ. 34 లక్షల ఆదాయం వచ్చినా, ఈసారి ఆ రికార్డులను అధిగమించామని చెప్పారు. దసరా ప్రత్యేక సందర్భంలో 20 అదనపు సర్వీసులను నడిపించామని, ఆ రోజున 1.6 ఆక్యుపెన్సీ రేషియో నమోదు చేసామని వివరించారు. అలాగే 67.80 ఇపి కే సాధించామని, మొత్తం 55,977 కిలోమీటర్లు మేర బస్సులు రాకపోకలు సాగించాయని తెలిపారు. ఈ విజయానికి డిపో సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేశారని, అందరికీ అభినందనలు తెలిపారు. తరువాత డిపో గేట్ వద్ద ఉద్యోగులు కేక్ కట్ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పీ. విజయశ్రీ, ఎంఎఫ్ ఎస్. సాహితీ, ఏడీసీలు, సూపర్వైజర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ నిధులు విడుదల చేసి ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ఆదుకోవాలి

**ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్**



**నర్సంపేట/అక్టోబర్ 7(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట డివిజన్ లొ నర్సంపేట నెక్కొండ నల్లబెల్లి, ఇతర మండలాలలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థుల గత నాలుగు సంవత్సరాల నుండి నిధులు రాలేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు స్క్రీన్ ద్వారా చదువుతున్న విద్యార్థులకు పాఠశాలకు అనుమతించమని నోటీసులు జారీ చేయడంతో విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల ఆవరణంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ... బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు నిధులు కేటాయించకపోవడంతో వారి విద్యను మధ్యలో ఆపివేస్తే పరిస్థితి నెలకొందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ విద్యార్థికి ఫీజులు ప్రభుత్వం చెల్లించి వారి విద్య అభివృద్ధికి కృషి చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు ఏబిఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెం ఎంపీటీసీబి2 టికెట్ స్థానికులకే కేటాయించాలి : రావుల గోపిగౌడ్

**తల్లాడ/అక్టోబర్7(జర్నలిస్ట్ వార్త) :**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం ఎంపీటీసీబి2 టికెట్ స్థానికులకే కేటాయించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు రావుల గోపిగౌడ్ పార్టీ అధిష్టానానికి కోరారు.



కేంద్రానికి ఫిర్యాదు చేసినట్లు, ఎంపీటీసీబి2 టికెట్ స్థానికులకే ఇవ్వకుండా ఇతర మహిళలకు ఇవ్వాలని పేర్లు బయటకు వస్తున్నాయని ఆయన తెలిపారు. గతంలో స్థానికులకే కాకుండా టికెట్ ఇచ్చినప్పుడు గ్రామంలో అభివృద్ధి సాధ్యం కాలేదని, అందువల్ల ఈసారి మాత్రమే స్థానికులకే కేటాయిస్తేనే అభివృద్ధి సాధ్యమని చెప్పడం గమనార్హం. రావుల గోపిగౌడ్, స్థానికులను పక్కన పెట్టి వేరే వ్యక్తులకు టికెట్ ఇస్తే పార్టీ నష్టపోయే అవకాశం ఉందని, కాంగ్రెస్ అధిష్టానం దీనిని గమనించి స్థానికులకే ఎంపీటీసీ టికెట్ కేటాయించాలి అని కోరారు.

# బీజేపీ జడ్పీటీసీ బరిలో రాపాక అశ్వినిప్రశాంత్



**రాయపర్తి/అక్టోబర్7(జర్నలిస్ట్ వార్త):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెడ్పిటిసి అభ్యర్థిగా రాపాక అశ్వినిప్రశాంత్ తమకు టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన రాపాక ప్రశాంత్ బాల్యం నుండి స్వయం సేవక్ గా ఉంటూ, 2009 నుండి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీలో పలు బాధ్యతలు నిర్వర్తించి, మండల బీజేవైఎం అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు పని చేశారు. ప్రస్తుతం వరంగల్ జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆదర్శ మూర్తి అయిన రాముడు మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఇంటి పైన దాడి కేసులో జైలు పాలయ్యారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులో 42 రోజులు జైలు శిక్ష అనుభవించారు. రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బాధ్యతగా వెళ్లి ప్రచారం చేశారు. తమ పైన రాష్ట్ర, జిల్లా నాయకత్వం నమ్మకముంచి జెడ్పిటిసి టికెట్ ఇస్తే రాయపర్తి మండల కేంద్రములో బీజేపీ జెండా ఎగురవేస్తా అని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యం

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**



**రాయపర్తి/అక్టోబర్7(జర్నలిస్ట్ వార్త):** రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు కష్ట పడి పని చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలో మండల ముఖ్య నాయకులతో కలిసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుకు ఎంతో కీలకం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం ప్రతి ఒక్కరు ఒక టీమ్‌గా పనిచేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి బూత్ స్థాయిలో కాంగ్రెస్ బలాన్ని పెంచి, అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని కోరారు. నాయకులు సమన్వయంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీని ఓడించే శక్తి ఎవరికీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి,మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి,పాలకుర్తి సోమనాధ ఆలయ ఛైర్మెన్ కృష్ణమాచార్యులు,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,ఆకుల సురేందర్ రావు,నంగునూరి అశోక్,కుందూరు రత్నాకర్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు,కుంట రమేష్, మాందాటి సుదర్శన్ రెడ్డి,ఎనగంధుల మురళి,భూక్యా సమ్మయ్య, పెండ్లి మహేందర్ రెడ్డి,చిర్ర మల్లయ్య, ఏసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎండీ ఉస్మాన్,జినుగు రత్నాకర్ రెడ్డి, ఇల్లందుల భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# రోగనిర్ధారణ పద్ధతుల నిషేధ చట్టం కట్టుదిట్టంగా అమలుచెయ్యాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం బ్యూరో/అక్టోబర్7(జర్నలిస్ట్ వార్త):**
గర్భధారణకు ముందు,గర్భధారణ సమయంలో రోగనిర్ధారణ పద్ధతుల నిషేధ చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో మంగళవారం నిర్వహించిన గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖర రావు, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఫర్టిలిటీ సెంటర్ లలో చికిత్సకు అయ్యే ఖర్చు నియంత్రణ, రేట్ కార్డు ప్రదర్శన జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్రసూతి ఆసుపత్రిలో ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా పి.సి.పి.ఎన్.డి.టి. యాక్ట్ పై బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.
చిన్నపిల్లల దత్తత కోసం సమాజంలో భారీ డిమాండ్ ఉందని, అనవసరంగా పిల్లలను చంపే సంస్కృతి పోవాలని, పుట్టిన తర్వాత దత్తత ఇచ్చేందుకు గల అవకాశాల గురించి కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలో రిజిస్టర్ కాని స్కానింగ్ కేంద్రాలు ఎక్కడైనా ఉన్నాయో పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.






ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 946 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం జైలు శిక్ష, జరిమాన విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని, జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని తెలిపారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రుల అనుమతి జారీ చేసే సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యం వంటి అంశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర రావు మాట్లాడుతూ పి.సి.పి.ఎన్.డి.టి. క్రింద నమోదు చేసే కేసుల్లో నిందితులకు తప్పనిసరిగా కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిందితులకు శిక్ష పడే విధంగా అవసరమైన ఆధారాలు సేకరించాలని అన్నారు. పోలీసు కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ పి.సి. పి.ఎన్.డి.టి. చట్టం కట్టుదిట్టంగా అమలు చేసేందుకు పోలీస్ శాఖ తరపున సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కేసు నమోదు చేసే సమయంలో వీడియో రికార్డింగ్ సాక్ష్యాలతో పట్టుకోవాలని అన్నారు. గతంలో తప్పులు జరిగిన ఆసుపత్రులు మరో పేరుతో నడిపించే అవకాశం ఉందని, అటువంటి వాటిపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ పీవో లు డా. చందు నాయక్, డా. సి. బిందు శ్రీ, డా. డి. రామారావు, డా. పి. వెంకట రమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. శంకర్, ఐఎంఏ ప్రెసిడెంట్ డా. ఎస్. రెహానా బేగం, డా. ఎస్. మంగళ, డా. జి. అపర్ణ, జాగృతి ఎన్జీవో ఎం. కుముదిని, డిసిపివో టి. విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.
-ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్ల పరిశీలన.
-పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్
-మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన.
- కిష్టాపురం చెక్పోస్ట్ ను పరిశీలించిన కలెక్టర్





**రాయపర్తి/అక్టోబర్ 7 (జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరగాలని, భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రక్కన నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ సత్యశరద పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం వరంగల్ జిల్లా సరిహద్దు కిష్టాపురం క్రాస్ రోడ్ లో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, హౌసింగ్ పీడీ గణపతి, డి బి సి డి వో పుష్పలత, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల అభివృద్ధి

- మహబూబ్ నగర్ గ్రామంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో 30 కుటుంబాలు.
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే.



**రాయపర్తి/అక్టోబర్7(జర్నలిస్ట్ వార్త):**
కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామి డాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మహబూబ్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ చెందిన సుమారు 30 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షంలో పని చేస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో విశేషమైన మార్పులు తీసుకువస్తున్నమన్నారు. ఈ అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ్ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, పెండ్లి మహేందర్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కంజర్ల ఎల్లయ్య, ఇల్లందుల భగవాన్, ఎండి నయీమ్, కుంట రమేష్, పాల్వంచ కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో బోధిస్తున్న మన వేమన శతకం

## పుస్తకాలను అందచేసిన అయ్యదేవర శేషగిరి దంపతులు.






**సత్తుపల్లి/అక్టోబర్7(జర్నలిస్ట్ వార్త):** సృజన అమెరికాలోని తెలుగు కుటుంబాల వారు తమ పిల్లలకు మాతృ భాషను బోధించే క్రమంలో వేమన శతక పద్యాలను కూడా నేర్పుతున్నారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన అయ్యదేవర శేషగిరిరావు, మాలతి దంపతులు సోమవారం అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ పట్టణం నందుగల కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో సృజన సాహితీ సమాఖ్య పంపిన వేమన శతక పద్య పుస్తకాలను అందచేసారు. శ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి స్థాపించిన ఈ దేవాలయంలో తెలుగు కుటుంబాల పిల్లలకు 'బాలదత్త' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి ఆదివారం బాల రామాయణం, బాల భారతం వంటి పురాణాల తోపాటు మాతృభాషను కూడా నేర్పుతున్నారు. ఇందులో భాగంగా మాతృభాషకు సంబంధించిన వేమన శతకం తోపాటు బాల సాహితీవేత్త వురిమళ్ళ సునంద రాసిన తెలుగు భాషా వాచకాలను స్వచ్ఛంద శిక్షకులు దీప్తి, శరణ్యలకు అందచేసారు. విద్యార్థులకు మాతృభాషా బోధనకు ఈ పుస్తకాలను ఈ సంవత్సరం నుండి ఉపయోగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పుస్తకాలను పంపిన సృజన సాహితీ సమాఖ్య, వురిమళ్ళ సునంద లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సాయి ప్రకాష్ కౌశిక్, తెలుగు కుటుంబాల వారు పాల్గొన్నారు.


# స్థానిక సంస్థల ఎన్నికల కు బి ఆర్ ఎస్ సిద్ధం :సండ్ర





**సత్తుపల్లి/అక్టోబర్7(జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై కీలక వ్యాఖ్యలు చేశారు. సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ఎన్నికలు ఖాయం అని, కొంత సమయం పట్టవచ్చునని కానీ అవి తప్పకుండా జరుగుతాయని స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ, ఎస్సీ , ఎస్టీ రిజర్వేషన్లు మారబోవని తెలిపారు. సత్తుపల్లి మండలంలో 13 ఎంపీటీసీలు, 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, అధికారం లో లేకపోయినా ప్రభుత్వ అసమర్థతను ఉపయోగించుకొని విజయం సాధించవచ్చని సూచించారు. సోషల్ మీడియాలో ఆక్టివ్‌గా ఉన్న వారిని పోలీస్ స్టేషన్‌లకు పిలుస్తున్నారని విమర్శించారు. గతంలో లేని బిన్నమైన సంప్రదాయం ప్రారంభమైందని ఆయన అన్నారు. రైతుల సమస్యలు ప్రస్తావిస్తూ, యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కల్యాణలక్ష్మి పథకం క్రమంగా అమలు చేశామని, ఇప్పుడు అది సరిగా జరుగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య రంగంలో కూడా నిర్లక్ష్యం నెలకొన్నదని, 100 పడకల ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నప్పటికీ దాన్ని ప్రారంభించకుండా పాత భవనంలోనే సేవలు అందిస్తున్నారని విమర్శించారు. దసరా, క్రిస్మస్ పండుగల సమయంలో చీరలు, గిఫ్ట్‌లు పంపిణీ చేసిన రోజులను గుర్తుచేశారు. ప్రస్తుతం పల్లె ప్రకృతి వనాలు లేకపోవడం, పారిశుధ్యం దెబ్బతినడం వల్ల పల్లెల్లో విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని అన్నారు. ప్రజా వ్యతిరేకతను ఓటుగా మలచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పెన్షన్ల పెంపు గురించి పెద్ద ఎత్తున హామీలు ఇచ్చినా, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు పెన్షన్ పెరుగుదల చూడలేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయమై విమర్శిస్తూ, అధికార పార్టీ కండువా కప్పుకున్నవారికే ఇళ్లు అందుతున్నాయని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులను పోలీస్ స్టేషన్‌లకు రానివ్వకుండా సీసీటీవీ కారణాలు చెబుతున్నారని ఆయన ప్రశ్నించారు. అలాగే, ఆంధ్రా నుండి విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతున్నా, దానిని ఎవరూ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయి విమర్శలు చేస్తూ, గ్యారెంటీ కార్డులతో ప్రజలను మభ్యపెట్టారని, వరంగల్, కామారెడ్డి డిక్లరేషన్లలో చేసిన వాగ్దానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.
చివరగా, రాబోయే ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేసుకుని సమగ్రంగా పోరాడాలని, ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు.

# గోపా జిల్లా శాఖ ఆధ్వర్యంలో నర్సంపేట శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమం



**నర్సంపేట/అక్టోబర్ 7 (జర్నలిస్ట్ వార్త):** నర్సంపేటలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న నాలుగు రోజులపాటు పూజా కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా గోపా శాఖ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వరంగల్ జిల్లా గోపా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొమ్మెర కుమారస్వామి గౌడ్, ప్రచార కార్యదర్శి మండ శ్యామ్ గౌడ్, కమిటీ సభ్యులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన డాక్టర్ బొమ్మెర కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ, "శ్రీ కంఠమహేశ్వర స్వామి గౌడల సమాజానికి ముఖ్య దైవం. గౌడులు ప్రకృతి ప్రేమికులు, సమాజ అభివృద్ధిలో ముందుండే వారుగా అన్ని రంగాల్లో ఎదగాలని, విద్యా, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రగతి సాధించాలని" కోరారు. నర్సంపేటలోని ప్రతి ఒక్కరికి భగవంతుని ఆశీర్వాదాలు కలగాలని, సమాజ ఐక్యతతో అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ బాధ్యులు నాగపురి కాంతి కిరణ్ గౌడ్, గోపా అసోసియేట్ ప్రెసిడెంట్ రామగోని సుధాకర్ గౌడ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, ఇతర గోపా నాయకులు పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ఆదుకోవాలి

## ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్




**నర్సంపేట/అక్టోబర్ 7 (జర్నలిస్ట్ వార్త):** బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలుగా నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ తెలిపారు. నర్సంపేట డివిజన్‌లోని నర్సంపేట, నెక్కొండ, నల్లబెల్లి తదితర మండలాల్లో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు యాజమాన్యాలు ఫీజులు చెల్లించకపోవడంతో తరగతులకు హాజరుకావొద్దని నోటీసులు జారీ చేసినట్టు ఆయన తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొట్ల నరేష్ మాట్లాడుతూ %–% "బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా చదువుకుంటున్న పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నిధులు కేటాయించకపోవడం విచారకరం. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజులను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును రక్షించాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఏబీఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థి సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం

## కమిషనర్ నరసింహ



**సత్తుపల్లి/అక్టోబర్7(జర్నలిస్ట్ వార్త):** సృష్టి ఉన్నంతకాలం మహర్షి వాల్మీకి జీవితం ప్రజలందరికీ స్ఫూర్తినిస్తుందని సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ అన్నారు. మంగళవారం సంస్కృతంలో ఆదికవి, పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత అయిన మార్షి వాల్మీకి జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన తెలపడానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహర్షి వాల్మీకి కీర్తి ప్రతిష్టలను ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు.

# బీసీ సంక్షేమ అధికారిగా ఎంపికైన సాయి శ్రీజ



**ఖమ్మం బ్యూరో /అక్టోబర్ 7(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల ప్రకటించిన గ్రూప్ -1 లో ఫలితాల్లో బీసీ సంక్షేమ అధికారిగా ఎంపికయి, రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా కేటాయించబడిన సాయిశ్రీజ, శిక్షణ లో భాగంగా ఖమ్మం జిల్లాకు వచ్చిన సందర్భంగా, మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి వున్నారు.

జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607
అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక
బుధవారం 8 అక్టోబర్ 2025

# నారాయణగిరిలో రైతు ఆత్మహత్య

## ఆర్థిక ఇబ్బందులు భరించలేక బావి పక్కన ఉరి

**హనుమకొండ బ్యూరో/ అక్టోబర్ 7 (జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి గ్రామానికి చెందిన దేవరుప్పుల బిక్షపతి (42) అనే రైతు ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే%-% బిక్షపతి తండ్రి వెంకటమల్లు. కులం: కుమ్మరి. వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకుని కుటుంబాన్ని పోషించేవాడు. అయితే సాగు ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, మందులు మొదలైన వాటికి అప్పులు పెరిగిపోయాయి. పైగా గత నాలుగు నెలలుగా ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ డబ్బులు ఖర్చు చేయాల్సి వచ్చింది. దీంతో మానసిక వేదనకు గురైన బిక్షపతి, 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి, రాత్రి 8 గంటల సమయంలో తమ వ్యవసాయ బావి పక్కన ఉన్న మెదుగు చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై మృతుడి భార్య దేవరుప్పుల శ్రీలత (38) ధర్మసాగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బిక్షపతికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

# బయ్యారం గట్టుముసలమ్మా వద్ద ఆటో ప్రమాదం

## -ఒకరు మృతి ఇంకొక్కరికి తీవ్రంగా గాయాలు

**బయ్యారం/అక్టోబర్ 7 (జర్నలిస్ట్ వార్త ):**



బయ్యారం గట్టు ముసలమ్మ ఆలయం సమీపంలో జరిగిన ఆటో ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఒకరు తాటిపాముల శ్రీమంతమ్మ ((గ్రామం సుధానపల్లి), భర్త పేరు బిక్షపతి (వయసు 55) మృతి చెందగా, మరొకరు భూక్య వీరన్న (వయసు 37), గ్రామం కారుకొండ, బయ్యారం మండలం కు చెందినవారని గుర్తించారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే బయ్యారం 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సేవలందించిన ఈఎంటీ వేమిశెట్టి శ్రీను, పైలట్ సిబ్బంది చాకచక్యంగా స్పందించడంతో, ఒకరికి ప్రాణాపాయం తప్పిందని స్థానికులు తెలిపారు. హాస్పిటల్ సిబ్బంది అంబులెన్స్ బృందాన్ని అభినందించారు.

# న్యాయవాదుల విధుల భహిష్కరణ

**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్7 (జర్నలిస్ట్ వార్త) :**




సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పైన సోమవారం రోజున జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, స్టేషన్ ఘన్పూర్ పట్టణకేంద్రంలో,కోర్టు న్యాయవాదులు,తమ విధులను భహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్ మాట్లాడు తూ, సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పైన జరిగిన దాడి భారత న్యాయ వ్యవస్థపైనే జరిగిన దాడిగా మేము భావిస్తున్నామని ఇది భారత న్యాయ చరిత్రలో ఒక చీకటి రోజని అన్నారు. ఇలాంటి ఘటనలు ప్రజా స్వామ్యనికి, న్యాయ వ్యవస్థకు మంచివి కావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్, ఉపాధ్యక్షుడు మునగాల రవీందర్, జాయింట్ సెక్రెటరీ గుర్రం బాబు, స్పోర్ట్స్ సెక్రటరీ మారపాక ప్రలక్ష్మణ్, లైబ్రరీ సెక్రెటరీ అమరోజు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పనికర శ్రీశైలం,న్యాయ వాదులు జోగు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

## . గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్

**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్ 7 (జర్నలిస్ట్ వార్త) :**



పౌష్టికాహారం తోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారు లు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ అన్నారు. మండలంలోని మీదికొండ గ్రామంలో గల రెండవ అంగన్వాడి సెంటర్లో మంగళవారం అంగన్వాడిటీచర్ వేల్పుల సువర్ణ ఆధ్వ ర్యంలో పోషణ మాస మహెూత్సవాలు ఘనంగా నిర్వ హించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఆకుకూ రలు కూరగాయలతో కలిగే లాభాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యసమసమాజం రూపుదిద్దు కుంటుందని అన్నారు. ఈ నెల 16వ తేదీ వరకు జరగ నున్న పోషణ మహెూత్సవాల్లో అంగన్వాడీటీచర్లు ప్రతి ఇంటిని సందర్శించి పోషణ లోపం ఉన్న గర్భిణీలను, తల్లులను, చిన్నారులను గుర్తించి ఆరోగ్య వంతులుగా చేయడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్ష ణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పిల్లలకు సక్రమంగా పోషకాహా రం అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అంగ న్వాడి టీచర్లపై ఉందని అన్నారు. పోషణ మాస ఉత్స వాల సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్ వేల్పుల సువర్ణ,వేల్పుల పోతరాజు,చిలువేరు సారయ్య, కాయితల రాజు, ఆశా కార్యకర్త లు, గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ ఆశయాలను సాధిస్తాం

## రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ రావు.



**బయ్యారం/అక్టోబర్ 7(జర్నలిస్ట్ వార్త):** ఆదివాసీల యొక్క ఆరాధ్య దైవం కొమరం భీమ్ యొక్క వర్ధంతి సందర్భంగా గురువారం మండలం కేంద్రంలోని రామాలయం సెంటర్ నందుగల కొమరం భీమ్ విగ్రహానికి, కొత్తపేటలోని కొమరం భీం విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం నైజం సర్కారుతో వీరోచితంగా పోరాడి అమరుడైన, ఆదివాసీల ఆరాధ్యదైవం అమరజీవి కొమరం భీం వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని రానున్న రోజుల్లో నేటి యువత హక్కుల సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల జేఏసీ చైర్మన్ వర్స ప్రకాష్,వైస్ చైర్మన్ అలెం కృష్ణ,కమిటీ సభ్యులు మెస్సు రాజశేఖర్, కోటెం పుల్లయ్య,వట్టం శ్రీను,బొల్లి మాల్సూర్, వర్స లక్ష్మయ్య,ఊకె రామ్మూర్తి, అలెం హరీష్,గొగ్గల రామకృష్ణ, ఇర్ప రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మధిర ఉత్తమ మున్సిపాలిటీలో చెత్త సమస్య..

-వార్డులన్నీ చెత్తమయం.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు

-మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం లోపించడం వల్ల పలు వార్డుల్లో ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు..

-ఇప్పటికే మధిర మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనుల వలన అస్తవ్యస్తంగా రోడ్లు..

పారిశుధ్యం చేసేవారు లేక రోడ్డు పక్కనే డంపింగ్ యార్డ చెత్తను పడేయడంతో దుర్గంధ భరితంగా కంపు కొడుతున్న వీధులు..

**టాక్స్‌లు వసూల్ ఫుల్.. అభివృద్ధి నిల్..**





**మధిర/అక్టోబర్7(జర్నలిస్ట్ వార్త):** మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో గత కొన్ని వారాలుగా చెత్తను స్వీకరించబడడంతో వీధులన్నీ చెత్తమయంతో దుర్గంధ భరితంగా కంపు కొడుతున్నాయి. మున్సిపాలిటీలోని పలు వార్డులోని ప్రజలు పారిశుధ్యం లోపించడం వల్ల సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు.. ఒకటో వార్డు చెత్త నందు చెత్త డ్రైనేజీ సమస్య, పారిశుద్ధ్యం లోపించడం వల్ల అనేకమంది డెంగ్యూతో బాధపడుతూ ఒకరిద్దరు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. అటు వైద్యశాఖ నుండి తూతూ మంత్రంగా ఉచిత క్యాంపులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు మున్సిపాలిటీ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడడం లేదు. మధిర పట్టణ నడి ఒడ్డున రామనాథం గారి హాస్పిటల్ గర్ల్స్ హై స్కూల్ తదితర ప్రాంతాల్లో గత కొన్ని వారాలగా చెత్తను పారిశుద్ధ్య కార్మికులు తీసివేయకపోవడం వల్ల వీధుల వెంట పేరుకుపోయి దుర్గంధ భరితంగా మారాయి.. గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో విద్యార్థులు ఈ దుర్గంధ భరితమైన గాలిని పీల్చుకోవడం వల్ల అనారోగ్య పాలవుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మధిర మున్సిపాలిటీ అధికారులు ఇప్పటికైనా స్పందించి మధిర మున్సిపాలిటీలో పలు వీధుల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించవలసిందిగా కోరుతున్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఓట్ల చోరీకి పాల్పడుతున్న

# బిజెపికి సహకరిస్తున్న ఎలక్షన్ కమిషన్...

ఓటును చోరీ చేసి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమానికి నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు , ఎంపీ కావ్య







**వర్ధన్నపేట/అక్టోబర్ 7(జర్నలిస్ట్ వార్త):** ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ప్రభుత్వం,బీజేపీ కనుసన్నల్లో నడుస్తున్న ఈసీ తీరుపై రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మంగళవారం ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమం వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ చౌరస్తాలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పాల్గొన్నారు. అనంతరం ఓటు చోరీకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాగరాజు గారు, ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి తమ సంతకాల ద్వారా నిరసన వ్యక్తం చేశారు. ఓటు చోరీ పై బూత్ స్థాయి, మండల,డివిజన్, గ్రామ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి సంతకాలని సేకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ, ఓటు హక్కును నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని దేశవ్యాప్తంగా ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిందని తెలిపారు. దేశ ఎన్నికల సంఘం, బీజేపీ కనుసన్నల్లో నడుస్తూ, దొంగ ఓట్లు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని ఆరోపిస్తూ, పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ గారు "ప్రజలు క్షేత్రస్థాయి నుంచి దేశస్థాయి వరకు జాగ్రత్తగా ఉండాలి" అని పిలుపునిచ్చారు అన్నారు. భారత రాజ్యాంగంలో కీలకమైన ఓటు వ్యవస్థను ధ్వంసం చేస్తూ, అధికారం కోసం బీజేపీ చేస్తున్న తంతును బహిర్గతం చేయడం మా బాధ్యత. ఈ విషయాన్ని గ్రామం నుంచి దేశ స్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కలిగించాలి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు.... **ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ** ప్రజాస్వామ్య వ్యవస్థలను బీజేపీ నాశనం చేస్తోందని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడి పవిత్ర హక్కు అని, ఆ హక్కును చోరీ చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. బీజేపీ ఓటు దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కి విజ్ఞప్తి చేస్తాం అని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల డివిజన్ గ్రామ స్థాయి స్థానిక కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్, మహిళా కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యాయామ విద్యలో బానోత్ రమేష్‌కు పీహెచ్‌డీ పట్టా

**బయ్యారం/అక్టోబర్ 7(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండలానికి చెందిన బానోత్ రమేష్ అన్నామలై యూనివర్సిటీ చిదంబరం (తమిళనాడు) నుండి ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పీహెచ్.డీ. పట్టా పొందారు.



### ఆయన పరిశోధన శీర్షిక:

హైదరాబాద్ రాష్ట్ర స్థాయి పురుష అథ్లెట్లలో వెయిట్ ట్రైనింగ్ తీవ్రతలు, ఫ్రీక్వెన్సీల ప్రభావం ఎంపిక చేసిన మోటార్ ఫిట్నెస్ శారీరక శాస్త్రీయ వేరియబుల్స్‌పై అధ్యయనం గురించి పరిశోధన చేశారు.

రాష్ట్ర స్థాయి అథ్లెట్లపై వెయిట్ ట్రైనింగ్ ప్రభావాన్ని విశ్లేషించిన ఈ పరిశోధన విశేష ప్రశంసలు అందుకుంది. పరిశోధనలో డా.ఏ.అంబానందన్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, అన్నామలై యూనివర్సిటీ) గైడ్‌గా మార్గదర్శకత్వం వహించారు. ప్రొఫెసర్ డా. కె. శివకుమార్ (విభాగాధిపతి, ఫిజికల్ ఎడ్యుకేషన్) ప్రోత్సాహం అందించారు. తమిళనాడు స్పోర్ట్స్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ డా. ఎస్. మనికండన్ బాహ్య పరీక్షకుడిగా విలువైన సూచనలు అందించారు. అలాగే, ప్రొఫెసర్ డా. వైజ్‌బ్లెస్డ్ సింగ్ ప్రోత్సాహం, మార్గదర్శకత అందించారు.

ప్రస్తుతం రమేష్ గురు నానక్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. రమేష్ తన విజయానికి కుటుంబ సభ్యులు, స్నేహితుల మద్దతు ఆశీస్సులే కారణమని పేర్కొన్నారు. ఈ విజయంతో బయ్యారం గర్వపడుతోందని గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.